RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 292 పేజీలు - 08 బుధవారం 16 సెప్టెంబర్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రండి

సిటీ కాలేజ్, ఉస్మానియా ఆస్పత్రిని పునరుద్ధరించండి

టూరిజం, ఎడ్యుకేషన్ రంగాల్లో సహకరించండి : ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5కు ముఖ్యమంత్రి ఆహ్వానం

తాజ్ ఫలక్ నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 15:** భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5ను కోరారు. తెలంగాణలోని విద్యా, పర్యాటక, వైద్య రంగాల్లో కలిసి పని చేద్దామని ఆయన విజ్ఞప్తి చేశారు. తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీ మ్ ఆగా ఖాన్-5తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. మంత్రి అజహరుద్దీన్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం సలహాదారు రామకృష్ణారావుతో పాటు పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులు, మిగతా2లో...




# బాదుడే!

నాడు జీఎస్టీ.. నేడు యూపీఐ

రూ. 2వేలు దాటితే

యూపీఐ లావాదేవీలపై త్వరలో

చార్జీల వసూలుకు కేంద్రం సన్నద్ధం

బ్యాంకర్లతో కమిటీ ఏర్పాటు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్ 15:** దేశ వ్యాప్తంగా ఏటికేడాది పెరుగుతున్న యూపీఐ చెల్లింపుల వల్ల వీసా, మాస్టర్ కార్డ్ వంటి అమెరికా ఉత్పత్తులకు నష్టం వాటిల్లుతుందన్న ఆందోళనల నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో 2 వేలకు పైగా విలువైన యూపీఐ చెల్లింపులకు ఛార్జీలను వర్తింపచేయా లని నిర్ణయించింది. అయితే 2 వేలు దాటిన లావాదేవీలపై మిగతా2లో...



## మాజీ మంత్రి ‘ఆళ్ల నాని’ మృతి

- గుండెపోటుతో విశాఖలో కన్నుమూత

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 15:** మాజీ మంత్రి ‘ఆళ్ల నాని’ గుండెపోటుతో కన్నుమూసారు. జగన్ ప్రభుత్వంలో కీలక బాధ్యతలు చేపట్టిన ఆళ్ల నాని, తొలుత కాంగ్రెస్ ఎమ్మెల్యేగా.. ఆ తర్వాత వైఎస్ జగన్ హయాంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా, డిప్యూటీ సీఎంగా సేవలు అందించారు. వైఎస్‌రాజశేఖరరెడ్డి హాయాంలో మిగతా2లో...

## ఠాణాలో దాడిపై విచారణ జరిపించండి

- పూర్తి సీసీటీవీ ఫుటేజ్‌ను విడుదల చేసి బాధ్యులపై కేసులు నమోదు చేయాలి
- బీఆర్‌ఎస్‌ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు
- కేటీఆర్ పీఏ, పీఆర్వోలపై దాడియత్నంపై ఖండన




**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 15:** సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పీఏ మహేందర్‌రెడ్డి, పీఆర్వో మహేశ్‌పై ముసుగులు ధరించిన వ్యక్తులు సోమవారం దాడికి యత్నించిన ఘటనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. విచారణ పేరుతో పండుగ రోజున పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి, సు మారు 15మంది ముసుగులు ధరించిన పోలీసులు ఇంటరాగేషన్ రూమ్‌లోకి వెళ్లి దాడికి ప్రయత్నించారని ఆరోపించారు. మిగతా2లో...

# 22ఏ అక్రమాలపై న్యాయ విచారణ జరపాలి

- ఇది భూభారతి కాదు...భూహారతి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- 30 శాతం కమీషన్ల ? ప్రయత్నాలను మానుకోవాలి కాలనీలు, అపార్ట్‌మెంట్లు, ?ఇండ్లను బేషరతుగా తొలగించాలిఇది భూభారతి కాదు... భూహారతి : కేటీఆర్




**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 15:** 22ఏ కింద లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చి ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టి దోపిడీకి పాల్పడుతున్నారనీ, 30 శాతం కమీషన్ల కోసం చేస్తున్న ఈ ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే నిలిపేయాలని డిమాండ్ చేశారు. 22ఏ అక్రమాలపై న్యాయ విచారణ జరపాలని కోరారు. మంగళవారం ఢిల్లీలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్లిన కేటీఆర్ మిగతా2లో...



## నిందితులను నేరుగా అరెస్టు చేయొద్దు.. చట్టప్రకారమే దర్యాప్తు జరుపాలి

- ఎర్రవల్లి రోడ్డు శుద్ధి కేసులో పోలీసులకు హైకోర్టు ఆదేశం

## 22ఏపై నేడు సీఎం కీలక ప్రకటన

అసెంబ్లీలో ప్రసంగించనున్న రేవంత్‌రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 15:** అసెంబ్లీ సమావేశాలు బుధవారం ఉదయం పది గంటలకు తిరిగి ప్రారంభం కానున్నాయి. సెక్షన్ 22ఏ అంశంపై చర్చ కొనసాగుతుందని అసెంబ్లీ కార్యదర్శి రేండ్ల తిరుపతి మంగళవారం తెలిపారు. 22ఏ అంశంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శనివారం చర్చను ప్రారంభించిన విషయం తెలిసిందే. మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్చార్డీలో మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి మిగతా2లో...

## అంతర్రాష్ట్ర బస్సుల కోసం బస్ టెర్మినల్స్.. :పొన్నం


2లో




## శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు పట్టువస్త్రాల సమర్పణ

- రేపు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 15:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా మిగతా2లో...

## గణనాథుడికి కేసీఆర్ దంపతులు ప్రత్యేక పూజలు



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 15:** వినాయక చవితి సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సతీ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. ఎర్రవెల్లి నివాసంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కేసీఆర్, సతీమణి శోభ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కేటీఆర్ కుమారుడు హిమాన్షు కూడా హాజరయ్యారు.

మిగతా2లో...

# 22ఏపై నేడు సీఎం కీలక ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

సమావేశమయ్యారు. 22ఏ అంశం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్న తీరుపై చర్చ జరిగినట్టు తెలిసింది. 22ఏ నిషేధిత జాబితా వల్ల సామాన్య ప్రజలకు కలిగిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వీలైనంత త్వరగా పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసే అవకాశమున్నది. ఉద్దేశపూర్వకంగానే ప్రజల భూములు, ఆస్తులను 22ఏ పరిధిలో చేర్చినట్టు ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం అసెంబ్లీలో స్పందించే అవకాశమున్నది. ప్రతిపక్షాలకు సమాధానం చెప్తారని తెలుస్తున్నది. సీఎం రేవంత్‌రెడ్డి ఏం మాట్లాడతారు, ఏం ప్రకటన చేస్తారనే దానిపై అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది. 22ఏ వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఏమైనా ఉపశమనం కలుగుతుందా?అన్నదాని కోసం ఎదురుచూస్తున్నారు. ఇంకోవైపు ధరణి పోర్టల్‌లో లోపాల వల్ల బీఆర్‌ఎస్ హయాంలో భారీగా భూదందాలు జరిగాయనే దానిపై సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో వివరించనున్నట్టు తెలిసింది. ముఖ్యంగా మాజీమంత్రి హరీశ్‌రావు, అతని మామ భూబదలాయింపులను ప్రోత్సహించిన అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించనున్నట్టు సమాచారం. బీఆర్‌ఎస్ నేతల అక్రమ భూదందాలపై విచారణకు ఆదేశించే అవకాశం లేకపోలేదని తెలుస్తున్నది. ఇప్పటికే ధరణి అక్రమాలపై సెట్ దర్యాప్తునకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే. ధరణిపై ప్రభుత్వం ఫోరెన్సిక్ ఆడిట్‌ను నిర్వహించింది. ఆ నివేదికను ఇంకా బహిర్గతం చేయలేదు. దీనిపైనా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టత ఇచ్చే అవకాశముందని తెలిసింది. దీంతో అందరి చూపు బుధవారం జరిగే అసెంబ్లీ సమావేశాలపైనే ఉంటుందనడంలో అతిశయోక్తి లేదు. 22ఏ అంశంపై చర్చ ముగిసిన అనంతరం ఎల్‌నినో ప్రభావంపై లఘు చర్చ ఉంటుందని అసెంబ్లీ కార్యదర్శి తిరుపతి తెలిపారు.

# శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు పట్టువస్త్రాల సమర్పణ

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల మైదానంలోని హెలిప్యాడ్‌కు చేరుకుని, అక్కడి నుంచి రోడ్డు మార్గాన తిరుమలకు సాయంత్రం 6.20 గంటలకు శ్రీ గాయత్రీ నిలయానికి చేరుకుంటారు. రాత్రి 7.40 గంటలకు బేడి ఆంజనేయస్వామిని దర్శించుకుంటారు. అనంతరం రాత్రి 7.55 గంటల నుంచి 9.15 గంటల వరకు వేంకటేశ్వరస్వామికి పట్టువస్త్రాలు సమర్పించి, స్వామి వారిని దర్శించుకుంటారు. దర్శనం అనంతరం గాయత్రీ నిలయానికి చేరుకుని రాత్రి బస చేస్తారు. **తిరుమలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం** బుధవారం ఉదయం 8.40 గంటలకు వీఐపీ క్యూ కాంప్లెక్స్-1లోని 17వ కంపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన యాత్రికుల అనుభవ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. 9.15 గంటలకు గోగర్భం డ్యామ్ సర్కిల్ వద్ద ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభిస్తారు. 9.35 గంటలకు ఎస్వీ మ్యూజియాన్ని ప్రారంభిస్తారు. అధికారులతో సమావేశమవుతారు. తిరుమలలో కార్యక్రమాలను ముగించుకుని బుధవారం మధ్యాహ్నం 02.00 గంటలకు అమరావతి చేరుకుంటారు.

# తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రండి

(మొదటి పేజీ తరువాయి)

అగా ఖాన్ ఫౌండేషన్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5 తండ్రి, దివంగత ఆగా ఖాన్-4 మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. హైదరాబాద్‌తో ఆగా ఖాన్ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆగా ఖాన్ ఫౌండేషన్‌పై తమకు అత్యంత గౌరవం ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో ఫౌండేషన్ తరఫున చేపడుతున్న కార్యక్రమాలను ఆయన కొనియాడారు. తెలంగాణ వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో ఆగా ఖాన్ ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఫౌండేషన్ సహకారంతో శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకుని ఇటీవలే ప్రారంభించుకున్న విషయాన్ని ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5కు సీఎం గుర్తుచేశారు. ఆగా ఖాన్ ఫౌండేషన్ సహకారంతో పునరుద్ధరించిన కుతుబ్ షాహీ టూంబ్స్ ప్రారంభోత్సవంలో తాము కలిసిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. **మూసీ పునరుజ్జీవంపై ప్రత్యేక దృష్టి** మూసీ పునరుజ్జీవనంపై ప్రత్యేక దృష్టి సారించామని ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈసా, మూసా నదుల సంగమంగా ఏర్పడిన మూసీ ఆక్రమణలకు గురి కావడంతో పాటు కాలుష్య కోరల్లో చిక్కుకుందన్నారు. మూసీని పునరుజ్జీవింపజేసి నైట్ ఎకానమీని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతంలోని సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో ఆగా ఖాన్ ఫౌండేషన్ సహకారాన్ని సీఎం కోరారు. ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని, ప్రస్తుతం ఉన్న ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని వారసత్వ సంపదగా గుర్తించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేయాలని ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. **ఫ్యూచర్ సిటీపై ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5 ఆసక్తి** 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఫ్యూచర్ సిటీపై ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-5 ఆసక్తి కనబరిచారు. ఫ్యూచర్ సిటీని ఎక్కడ నిర్మిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డిని ఆయన ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు సమీపంలో ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇందు కోసం సింగపూర్ కంపెనీ మాస్టర్ ప్లాన్ రూపొందిస్తోందని వివరించారు. ఫ్యూచర్ సిటీని నెట్-జీరో సిటీగా ఏర్పాటు చేస్తామని, దాదాపు 15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్ ఉంటుందని ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5కు తెలిపారు. ఇప్పటికే అమెజాన్ వంటి ప్రముఖ సంస్థలు ఫ్యూచర్ సిటీలో తమ కార్యకలాపాలను ప్రారంభించాయని సీఎం వెల్లడించారు. **2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ లక్ష్యం** 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా ప్రస్తుతం 2.5 శాతం ఉందని, దాన్ని 10 శాతానికి పెంచుతామని తెలిపారు. ఇందులో భాగంగా డిసెంబర్ 7 నుంచి మూడు రోజుల పాటు భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించను న్నట్టు సీఎం తెలిపారు. సమ్మిట్‌కు ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5 సీఎం ఆహ్వానించారు. సమ్మిట్‌లో 100కు పైగా దేశాల ప్రతినిధులు పాల్గొంటారని, వ్యాపార అవకాశాల కోసం తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని సీఎం వివరించారు. **విద్యా, పర్యాటక రంగాల్లో సహకారంపై చర్చ** ఇటీవల బ్రిటన్, అమెరికా పర్యటనల్లో వివిధ ప్రపంచస్థాయి యూనివర్సిటీలతో తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాల గురించి సీఎం సలహాదారు రామకృష్ణారావు ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5కు వివరించారు. హార్వర్డ్ యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌తో పాటు ఇతర యూనివర్సిటీలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలు ప్రారంభించడా నికి అంగీకరించాయని ఆయన తెలిపారు. మరోవైపు, ఫ్యూచర్ సిటీలో ఆగా ఖాన్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా కోరారు. పర్యాటక రంగంలో ఆగా ఖాన్ ఫౌండేషన్ పాత్రను స్పెషల్ చీఫ్ సెక్రటరీ వాణీ ప్రసాద్ గుర్తు చేశారు. భవిష్యత్తులో మరింత సహకారం అందించాలని ఆమె కోరారు.

# 22ఏ అక్రమాలపై న్యాయ విచారణ జరపాలి

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడారు. 22ఏ అంశంపై అసెంబ్లీలో ప్రభుత్వం సరైన సమాధానం ఇస్తుందని ఆశించామనీ, రెవెన్యూ మంత్రి కేవలం 'సారీ'తో సరిపెట్టారని అన్నారు. "తప్పు చేసింది అధికారులు కాదనీ ప్రభుత్వమేనని విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా అధికారులపై నెపం నెట్టడం సరికాదన్నారు. ప్రజలు కష్టార్జితంతో కొనుగోలు చేసిన కాలనీలు, అపార్ట్‌మెంట్లు, ఇండ్లను నిషేధిత జాబితాలో చేర్చినట్లయితే వాటిని బేషరతుగా తొలగించి, బాధితులకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ధరణి రక్షణ కవచంధరణి వ్యవస్థ ప్రజల ఆస్తులకు రక్షణ కవచంలా ఉండేదని కేటీఆర్ అన్నారు. యజమాని వేలిముద్ర లేకుండా ఆస్తి బదిలీ చేయడం సాధ్యం కాని విధంగా భద్రత ఉండేదన్నారు.ప్రస్తుతం యజమానులకు తెలియకుండానే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయనీ, ఆస్తులు నిషేధిత జాబితాలోకి వెళ్తున్నాయని ఆరోపించారు. ఇది భూభారతి కాదనీ, భూ హారతి అని విమర్శించారు. అన్ని అడ్డగోలు చర్యలను నిలిపేసి, ప్రజల యాజమాన్య హక్కులకు రక్షణ కల్పించేలా యథాతథ పరిస్థితిని పునరుద్ధరించాలని కోరారు.అసైన్డ్ భూములపై హామీ నిలబెట్టుకోవాలిఅసైన్డ్ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని ఇప్పుడు అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు చెందిన అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేసి, వారికి యాజమాన్య హక్కులు కల్పించాలని అన్నారు. అసైన్డ్ భూములకు పట్టాలిచ్చే పేరుతో ముందుగానే ఒప్పందాలు జరుగుతున్నాయన్న అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి పథకం వెనుక అక్రమాలు ఉన్నాయని చెప్పారు. రెండేండ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం వస్తుందనీ, తప్పు చేసిన వారిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు.ప్రధాన ప్రతిపక్షాన్ని సభ నుంచి బయటకు పంపారుప్రజాస్వామ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా నిరసన తెలిపే హక్కు తమకుందని కేటీఆర్ అన్నారు. బీఆర్‌ఎస్ సభ్యులు అనని మాటలను అంటగట్టి, సభ నుంచి బయటకు పంపారని ఆరోపించారు. ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అంశాల నుంచి తప్పించుకునేందుకే తమను సస్పెండ్ చేసిందన్నారు.సస్పెండ్ చేసినప్పటికీ తాము ప్రజల్లోనే ఉన్నామని చెప్పారు. ప్రజా సమస్యలను ఎత్తిచూపుతూనే ఉంటామన్నారు.తప్పు చేసింది ప్రభుత్వం శిక్ష అనుభవిస్తున్నది ప్రజలు అని వ్యాఖ్యానించారు. నిషేధిత జాబితాలో ఆస్తులను చేర్చడం ద్వారా ప్రజల యాజమాన్య హక్కులను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. ఇవాళ తప్పించుకున్నా రేపు తప్పించుకోలేరని హెచ్చరించారు.పోలీసులపై నమ్మకం లేదు.. న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాంప్రతిపక్ష నేత కేసీఆర్ ఇంటిపై దాడి ఘటనను ప్రస్తావిస్తూ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. తమ సిబ్బందిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి అక్కడే కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల కంటే హీనంగా పనిచేస్తున్నారని విమర్శించారు. పోలీసులను నమ్ముకుంటే న్యాయం దొరకదనే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్నామని చెప్పారు. న్యాయస్థానంలో తప్పకుండా న్యాయం దొరుకుతుందని ఆశిస్తున్నామని అన్నారు.

# చైనాలో 2027 బ్రిక్స్ సదస్సు : జిన్‌పింగ్



తొలి అక్షరం/న్యూఢిల్లీ :సెప్టెంబర్ 15:

వచ్చే సంవత్సరం జరిగే బ్రిక్స్ సదస్సుకు తాము ఆతిథ్యం ఇస్తామని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ తెలిపారు. 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ముగింపు సమావేశంలో జిన్‌పింగ్ ప్రసంగించిన తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ వచ్చే సంవత్సరం జరిగే సమావేశాలకు అధ్యక్షత వహిస్తున్నందుకు ఆయనను అభినందించారు. జిన్‌పింగ్ ప్రకటనను చైనా అధికార వార్తా సంస్థ సిన్హువా, భారత్‌లోని చైనా రాయబార కార్యాలయం ధృవీకరించాయి. అయితే సదస్సును ఎక్కడ, ఎప్పుడు నిర్వహిస్తారనే వివరాలు తెలియలేదు.

# బాదుడే!

(మొదటి పేజీ తరువాయి)

ఛార్జీలు విధించాలన్న నిర్ణయంపై విపక్షాలతో పాటు సాధారణ ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దీంతో కేంద్రం ఇవాళ మరో కీలక ప్రకటన చేసింది. 2 వేలు దాటిన యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఛార్జీలు విధిస్తామని, అయితే ఈ ఛార్జీల్ని వినియోగదారులు చెల్లించాల్సిన అవసరం లేదని, వ్యాపారులే చెల్లిస్తారని కూడా కేంద్రం వెల్లడించింది. వినియోగదారులకు ప్రస్తుతం ఉన్న విధంగానే యూపీఐ సేవలు ఉచితంగానే అందుబాటులో ఉంటాయని 'నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా' స్పష్టం చేసింది. సవరించిన యూపీఐ మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధానం అక్టోబర్ 15 నుండి అమల్లోకి రానుందని కూడా ప్రకటించింది.కేంద్రం వాదన ఎలా ఉన్నా.. యూపీఐ చెల్లింపులు చేసేటప్పుడు అవి 2 వేలు మించితే వ్యాపారులపై భారం పడినా, వారు తిరిగి వినియోగదారులపైనే దాన్ని మోపుతారు. ఇదే అంశాన్ని విపక్షాలు పదే పదే ప్రస్తావిస్తున్నా కేంద్రం మాత్రం నేరుగా భారం పడటం లేదని వాదిస్తోంది. ఇప్పుడు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఎన్‌పీసీఐ కూడా వినియోగదారులపై ఎలాంటి భారం పడదని చెబుతోంది. కానీ వ్యాపారులు తమపై పడే చిన్న భారాన్ని కూడా వినియోగదారులపై బదిలీ చేయడం మొదలుపెడితే యూపీఐ లావాదేవీలు నెమ్మదించే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# మాజీ మంత్రి 'ఆళ్ల నాని' మృతి

(మొదటి పేజీ తరువాయి)

యువజన కాంగ్రెస్ నాయకునిగా కొనసాగిన నాని మూడు సార్లు ఎమ్మెల్యేగా కొనసాగారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఓటమి అనంతరం పార్టీకి దూరంగా ఉంటూ వచ్చిన ఆయన ఇటీవలే టీడీపీలో చేరారు. ఆళ్ల నాని మృతితో ఏలూరులో విషాదం నెలకొంది. నాని పార్థివదేహాన్ని విశాఖపట్నం నుండి ఏలూరు తీసుకొచ్చి ఏలూరులో అంత్యక్రియలు జరపనున్నారు.

# అంతర్రాష్ట్ర బస్సుల కోసం బస్ టెర్మినల్స్..: పొన్నం

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 15:** కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రతోపాటు ఔటర్‌రింగ్ రోడ్డు వైపు నుంచి వచ్చే బస్సులను నగరంలోకి రాకుండా టెర్మినల్స్ వరకే నడిచేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విమానాశ్రయం వైపు వెళ్లే బస్సులు, నగరానికి వచ్చే అంతర్ జిల్లా బస్సులు కూడా అవసరాన్ని బట్టి నిర్దేశిత టెర్మినల్స్ వద్దే నిలిపి, అకడి నుంచి ప్రయాణికులను వివిధ ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు చేపడుతున్నట్టు పేర్కొన్నారు. దీంతో నగర ప్రధాన రహదారులపై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గే అవకాశం ఉన్నదని తెలిపారు. గాజులరామారం, శంషాబాద్, ఎల్బీనగర్, ఘట్‌కేసర్ ప్రాంతాల్లో బస్ టెర్మినల్స్ ఏర్పాటు చేసే ప్రతిపాదనలపై దృష్టి సారించామని వెల్లడించారు. ఆయా టెర్మినల్స్ నుంచి ప్రయాణికులు గమ్యస్థానాలకు సులభంగా చేరుకునేలా సిటీ బస్సులు, మెట్రో రైలు, ఎంఎంటీఎస్ సేవలను సమన్వయం చేస్తున్నట్టు పేర్కొన్నారు. **కుట్టుమిషన్ల దరఖాస్తు గడువు 30కు పొడిగింపు** బీసీ సంక్షేమశాఖ బీసీ మహిళల కోసం కుట్టుమిషన్ల పంపిణీ పథకానికి సంబంధించిన దరఖాస్తుల గడువును ఈ నెల 30 వరకు పొడిగించినట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నియోజకవర్గానికి 1,000 చొప్పున మొత్తం 1.19 లక్షల మంది మహిళలకు ఆటోమేటిక్ కుట్టు మిషన్లను 100 శాతం సబ్సిడీపై అందిస్తున్నట్టు తెలిపారు. 30లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు కుట్టుమిషన్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా 3.50 లక్షల మంది మహిళలు దరఖాస్తు చేసుకున్నట్టు బీసీ సంక్షేమశాఖ వర్గాలు వెల్లడించాయి.

# గణనాథుడికి కేసీఆర్ దంపతులు ప్రత్యేక పూజలు

(మొదటి పేజీ తరువాయి)

తాత, నానమ్మతో కలిసి అతడు కూడా పూజలో పాల్గొన్నారుబీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ సతీ సమేతంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఎర్రవెల్లి నివాసంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కేసీఆర్, సతీమణి శోభ పాల్గొన్నారు. మట్టి వినాయకుడికి పూజలు చేసి.. తెలంగాణ ప్రజానీకం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమానికి కేటీఆర్ కుమారుడు హిమాన్షు కూడా హాజరయ్యారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా తెలంగాణ ప్రజలకు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలు తొలగించి, విజయాలను అందించే దైవంగా, వినాయకుణ్ణి హిందూ సమాజం కొలుచుకుంటుందని అన్నారు.దైవ పూజలను, ధార్మిక క్రతువులు విఘ్నేశ్వరుని పూజతో ప్రారంభించడం ద్వారా హిందూ సంప్రదాయాల్లో గణనాయకునికి తొలి ప్రాధాన్యతనిస్తామని కేసీఆర్ తెలిపారు. వాడ వాడలా మండపాలు ఏర్పాటు చేసుకుని తొమ్మిది రోజుల పాటు గణేశ్ నవరాత్రులు జరుపుకుంటూ, పిల్లలు పెద్దలు అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయకునికి పూజలు నిర్వహిస్తారని తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, వ్యవసాయం తిరిగి గాడినపడి, పాడి పంటలతో తెలంగాణ రైతు కుటుంబాలు సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా దీవించాలని కోరుతూ, ఏకదంతుడిని కేసీఆర్ ప్రార్థించారు.

# రాణాలో దాడిపై విచారణ జరిపించండి

(మొదటి పేజీ తరువాయి)

లీగల్ టీమ్ అడ్డుకోవడంతో వారు వెనుదిరిగారని తెలిపారు. సీసీటీవీ ఫుటేజ్‌ను విడుదల చేసి బాధ్యులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# నిందితులను నేరుగా అరెస్టు చేయొద్దు.. చట్టప్రకారమే దర్యాప్తు జరుపాలి

## - ఎర్రవల్లి రోడ్డు శుద్ధి కేసులో పోలీసులకు హైకోర్టు ఆదేశం



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 15:**

సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ నివాసం వద్ద రోడ్డును పసుపునీటితో శుద్ధి చేశారంటూ నమోదైన కేసులో నిందితులను నేరుగా అరెస్టు చేయరాదని హైకోర్టు ఆదేశించింది. నిందితులకు నోటీసులు జారీచేసి చట్టప్రకారం ఈ కేసు దర్యాప్తు జరుపాలని పోలీసులకు స్పష్టం చేసింది.ఈ కేసులో తమను అక్రమంగా అరెస్టు చేసే అవకాశం ఉన్నదన్న అనుమానంతో బీఆర్‌ఎస్‌కు చెందిన పలువురు వేర్వేరుగా 3 లంచ్ మోషన్ పిటిషన్లు దాఖలు చేయడంతో జస్టిస్ టీ మాధవీదేవి మంగళవారం పై ఆదేశాలు జారీచేశారు.

# వర్ష బాధితులకు అండగా చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్

**- ఇళ్లలోకి నీరు చేరిన మూడు నిరుపేద కుటుంబాలకు తక్షణ సాయం**





**తొలి అక్షరం/చౌటుప్పల్. సెప్టెంబర్ 15:** చౌటుప్పల్: ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అని చాటి చెబుతూ చౌటుప్పల్ పురపాలక చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మానవత్వాన్ని చాటుకున్నారు. గత రాత్రి కురిసిన భారీ వర్షాలకు ఇళ్లలోకి నీరు చేరి నిత్యావసర వస్తువులు నీట మునిగిన మూడు నిరుపేద కుటుంబాలను ఆమె పరామర్శించి తక్షణ సాయం అందించారు.వర్షాల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు 50 కిలోల బియ్యంతో పాటు ఇతర నిత్యావసర సరుకులను స్వయంగా అందజేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలిచి, వారికి అవసరమైన సహాయం అందిస్తామని చైర్‌పర్సన్ భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పాక చిరంజీవితో పాటు కాలనీ వాసులు పాల్గొని బాధిత కుటుంబాలకు మద్దతు తెలిపారు. ఆపద సమయంలో వెంటనే స్పందించి నిరుపేద కుటుంబాలకు సహాయం అందించిన చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్‌ను స్థానిక ప్రజలు అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలు ఆకాంక్షించారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధులకు ఘన నివాళి

**తొలి అక్షరం/జవహర్ నగర్,సెప్టెంబర్15:**తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో 15 9 2026 ఉదయం 11 గంటలకు కమలానగర్ ఆఫీసులో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవంలో భాగంగా బైరాన్ పల్లి అమరవీరులకు నివాళులర్పిస్తూ సభ నిర్వహించడం జరిగింది. సభా కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూపు బాధ్యులు గౌడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. అమరవీరులను కిరాతకంగా హత్య చేసిన ప్రదేశం స్మృతి చిహ్నం చిత్రపటానికి ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు కోమటి రవి గారు, సామాజిక ఉద్యమ నేత జయరాజు గారు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయరాజు గారు మాట్లాడుతూ భారతదేశంలో ప్రజలు పోరాటం చేసిన గొప్ప చరిత్ర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం. 1946 నుండి 1951 వరకు మహా ఉద్యమంగా నడిచింది. వీరనారి ఐలమ్మ, దొడ్డి కొమరయ్యల వీరోచిత పోరాటం నిజాం సర్కార్ కు, జమీందార్ జాగిర్దారులకు వ్యతిరేకంగా మహోజ్వల పోరాటం నడిపారు. ఆనాడు ఆంధ్ర మహాసభ, ఆ తర్వాత కమ్యూనిస్టు పార్టీ విసునూరు



దేశముఖ్ లాంటి దుర్మార్గాలకు వ్యతిరేకంగా వెట్టిచాకిరికి వ్యతిరేకంగా ఎదురొడ్డి పోరాడారు. గ్రామ గ్రామాన సంఘాలు పెట్టి రజాకార్లకు వ్యతిరేకంగా భూస్వాముల గుండాలకు వ్యతిరేకంగానూ విరోచితంగా పోరాడారు. ఆ సందర్భంగా రజాకార్లు, భూస్వాములు, నిజం పోలీసులు కలిసి 1948 ఆగస్టు 27వ తేదీన బైరాన్ పల్లి గ్రామంలో దాడులు చేసి దాదాపు 119 మంది ప్రజలు వారే పోరాట యోధులు అయినటువంటి వారిని తుపాకులతో అతి కిరాతకంగా హత్య చేశారు. దానితో మొత్తం తెలంగాణ ప్రాంతంలో సాయుధ పోరాటం ఉవ్వెత్తున లేచి నిజాం సర్కారును రజాకార్లను తరిమికొట్టే పరిస్థితి వచ్చింది. ఆనాడు పటేల్ సైన్యం నిజాం సర్కార్ తో రాజీకొచ్చి సాయుధ పోరాటాన్ని అణిచివేసేందుకోసం తెలంగాణను 1948 సెప్టెంబర్ 17వ తేదీన విలీనం చేయడం జరిగిందని తెలిపారు. ఆ పోరాటంలో అమరులైన విప్లవ వీరులకు నివాళులర్పించడం జరిగింది. కోమటి రవి గారు, గౌడుగు యాదగిరిరావు, రుక్కయ్య గారు, ఎం భాస్కర్ రావు తదితరులు ప్రసంగించారు అనంతరం అమరవీరుల స్మృతి చిహ్నానికి పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం శ్రీనివాసరావు, ఎన్ శ్రీనివాస్, జి శ్రీనివాసులు, నవతెలంగాణ రవి, సుధాకర్,గౌసియా, రుక్కయ్య, ఉన్ని కృష్ణ, శ్రీమన్నారా యణ, ఉమామహేశ్వరరావు, భాస్కర్ రావు, వెంకటేశ్వ రరావు, జి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణపై సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ సమీక్ష

**- అంకిరెడ్డిగూడెంలో ప్రత్యేక సమగ్ర సవరణ పత్రాల పరిశీలన**



**తొలి అక్షరం/చౌటుప్పల్. సెప్టెంబర్ 15:** చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా పత్రాల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ మండల రెవెన్యూ అధికారి ఎస్. సూరయ్య ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ సమీక్షలో కార్యక్రమం కొనసాగింది.గ్రామంలో గతంలో ఉన్న 1,427 మంది ఓటర్లలో 94 మంది తొలగింపుతో ప్రస్తుతం 1,333 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. రెండు ఎన్నికల బూత్‌ల పరిధిలో 274 మంది ఓటర్లు సవరణలు చేసుకునేందుకు సంబంధిత ఆధారాలతో హాజరై తమ వివరాలను సరిచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారి వినయ్, బూత్ స్థాయి అధికారి బొల్లు అండాలు, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు నల్ల జయప్రద, గ్రామ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ యువత, మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకే డబ్ల్యూజేఐ: హనుమండ్ల రామకృష్ణారెడ్డి

**మండల డబ్ల్యూజెఐ నూతన ఏకగ్రీవ కమిటీ ఎన్నిక**

**అధ్యక్షులు గుల్లపెల్లి సదానందం**

**ప్రధానకార్యదర్శి కుమ్మరి రామ్మూర్తి**

**తొలి అక్షరం/పెద్దవంగర సెప్టెంబర్ 15:**జర్నలిస్టుల ఐక్యత, వారి హక్కుల పరిరక్షణే ధ్యేయంగా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) నిరంతరం రాజీలేని పోరాటం చేస్తుందని ఆ సంఘం జిల్లా అడహాక్ కన్వీనర్ హనుమండ్ల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం పెద్దవంగర మండల కేంద్రంలో డబ్ల్యూజేఐ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నుకున్నట్లు రామకృష్ణారెడ్డి తెలిపారు. మండల అధ్యక్షుడిగా గుళ్ళపల్లి సదానందం, ఉపాధ్యక్షుడిగా రాయారవు రాజు, ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి



రామ్మూర్తి , కోశాధికారిగా తాళ్ళపల్లి మల్లేష్, సహాయ కార్యదర్శిగా సుధా గాని యాకయ్య, సభ్యులుగా అంకం తులసి వేణు, ఎరుకుల సమ్మయ్య, పొనుగోడు బాలాజీ ఎన్నికయ్యారు. అనంతరం మండల అధ్యక్షుడిగా గుల్లపల్లి సదానందం,ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి రామ్మూర్తి లను జిల్లా అడహాక్ కన్వీనర్ హనుమండ్ల రామకృష్ణారెడ్డి సభ్యులతో కలిసి శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా అడహాక్ కన్వీనర్ హనుమండ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, హెల్త్ కార్డులు, ఫీజు రాయితీలు అర్హులైన ప్రతి పాత్రికేయుడికి అందేలా తమ సంఘం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి సంఘటితంగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో ఉపాధ్యక్షులు తోకల రామచందర్ , కో కన్వీనర్ కొండి సాయికిరణ్ నేత, నల్ల జగన్ రెడ్డి మండల నాయకులు రాయరాపు రాజు. మల్లేష్. పానుగోత్ బాలాజీ. సుదగాని యాకయ్య. పాల్గొన్నారు.

# గడ్డం శ్రీను గణేష్ హారతి పాటకు విశేష ఆదరణ



**తొలి అక్షరం/రామన్నపేట, సెప్టెంబర్ 15:**రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గడ్డం శ్రీను రచించిన శ్రీ గణేష శ్రీ గణేష హారతి పాటకు విశేష ఆదరణ లభిస్తోంది.జి ఎస్ పి మ్యూజికల్ ఛానల్ ద్వారా విడుదలైన ఈ పాట యూట్యూబ్, ఇన్‌స్టా, ఫేస్‌బుక్ లలో దూసుకుపోతోంది. కవిత, రమ్య గానం చేయగా, రవి స్టూడియో సంగీతం అందించారు. చరణ్ రాజ్ కెమెరా, ఎడిటింగ్ చేశారు. నిర్మాతలు బ్రాహ్మణి–లక్ష్మీనారాయణ దంపతులకు, ప్రేక్షకులకు గడ్డం శ్రీను కృతజ్ఞతలు తెలిపారు.

# పెద్దవంగర మండల అభివృద్ధిపై అధికారులతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విస్తృత సమీక్ష

**ప్రజా సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం**

**తొలి అక్షరం/పెద్దవంగర సెప్టెంబర్ 15:**పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దవంగర సెప్టెంబర్ 15 తొలి అక్షరం పెద్దవంగర మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులతో పాటు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, సర్పంచులతో, పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న సేవలు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై శాఖల వారీగా ఎమ్మెల్యే సుదీర్ఘంగా సమీక్షించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే



సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ముఖ్యంగా తాగునీటి సరఫరా, రహదారుల నిర్మాణం, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్యం, విద్యుత్, విద్య, వైద్య సేవలు, వ్యవసాయానికి సంబంధించిన అంశాలు, సాగునీటి సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.సమావేశంలో ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ప్రతి సమస్యను ప్రాధాన్యతతో పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో అక్కడికక్కడే చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, గ్రామీణ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. మండలంలోని ప్రతి గ్రామం అభివృద్ధి బాటలో ముందుకు సాగేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమీక్ష సమావేశంలో మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల చలో యాదగిరిగుట్ట

**● తెలంగాణ ఉద్యమకారుల తొమ్మిదవ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి ● తెలంగాణ ఉద్యమకారుల మహబూబాద్ జిల్లా సంయుక్త కార్యదర్శి పెరుమాండ్ల చంద్రమౌళి గౌడ్**



**తొలి అక్షరం/నెల్లికుదురు సెప్టెంబర్ 15:** నెల్లికుదురు మండలం నుండి చలో యాదగిరిగుట్ట తెలంగాణ ఉద్యమకారుల ఫోరశీ 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుక యాదగిరిగుట్ట లోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో నిర్వహించబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహబూబాబాద్ జిల్లా సంయుక్త కార్యదర్శి పెరుమాండ్ల చంద్రమౌళి గౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం ఉద్యమకారుల సంక్షేమం కోసం సామాజిక ప్రజాస్వామిక తెలంగాణ సాధన కోసం ఈ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నుండి నిర్వహించబోతున్నామని దీనికి తెలంగాణ ఉద్యమకారులు అందరు పాల్గొనాలని కోరుతున్నాం కెసిఆర్ 10 సంవత్సరాల ఉద్యమకారులకు చేసిన న్యాయం లేదని అన్నారు. ఇప్పుడు 1000 రోజుల పాలనలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు చేసింది శూన్యమేనని అన్నారు సేకరించి ముఖ్యమంత్రికి ఉద్యమకారుల నివేదిక సేకరించి ఇచ్చిన తర్వాత ఉద్యమకారులకు ఎందుకు హామీలను ప్రారంభించడం లేదని అన్నారు ఉద్యమకారుల డేటా సేకరించకుండా అనవసరపు మాటలు మాట్లాడి ఉద్యమకారుల మనోభావాలు దెబ్బతియ్యవద్దని చెప్పారు ఉద్యమకారుల భవిష్యత్తు కార్యాచరణ ఈనెల 27వ తేదీన యాదాద్రిలో 9వ విరువ దినోత్సవ లో ప్రకటిస్తారని అన్నారు. ఈ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నందగిరి రజినీకాంత్ అడ్వకేట్ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ వారి కృషి పట్టుదలతో ఉద్యమము జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు వీరగాని మల్లేశం గౌడ్ నల్లికుదురు మండల అధ్యక్షుడు కుమ్మరి కుంట్ల మౌనేందర్ ఉన్నారు.



# టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎర్రబెల్లి స్వర్ణ

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** టీపీసీసీ అధ్యక్షులుగా రెండేళ్ళు పూర్తి చేసుకున్న బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులుగా రెండు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ గాంధీభవన్ లో బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ...మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో మరింత బలోపేతం అయిందని,కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపారని కొనియాడారు.సామాన్య కార్యకర్త నుండి రాష్ట్ర అధ్యక్షుడి స్థాయికి ఎదిగిన ఆయన ప్రస్థానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంలో ప్రజా సమస్యలపై పోరాటం చేయడంలో ఆయన చూపిస్తున్న చొరవ అభినందనీయమని,మహిళా కాంగ్రెస్ తరపున ఎల్లప్పుడూ ఆయనకు పూర్తి మద్దతు ఉంటుందని ఎర్రబెల్లి స్వర్ణ తెలిపారు.రాబోయే రోజుల్లో కూడా ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరిన్ని విజయాలు సాధించాలని,ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# బీఆర్ఎస్ ఏం చేసిందని అడిగేవారికి అభివృద్ధే సమాధానం

**రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్, మిషన్ భగీరథ, ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశాం: ఢిల్లీ మాధవరెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చౌటుప్పల్ మండలం**



**తొలి అక్షరం/చౌటుప్పల్. సెప్టెంబర్ 15:** చౌటుప్పల్ మండలం: బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టిందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే బీఆర్ఎస్ పాలనకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేశామని తెలిపారు. సాగునీటి రంగంలో కాళేశ్వరం, మిషన్ కాకతీయ వంటి కార్యక్రమాలతో చెరువులు, సాగునీటి వనరుల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు వివరించారు. ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలనే లక్ష్యంతో మిషన్ భగీరథ పథకాన్ని అమలు చేసినట్లు తెలిపారు.పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితరులకు అండగా ఆసరా పింఛన్లు, నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఆడపిల్లల వివాహాలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, గర్భిణులు, శిశువుల సంక్షేమం కోసం కేసీఆర్ కిట్, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం కంటి వెలుగు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత రైతు సంక్షేమం, సాగునీరు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం, సంక్షేమ రంగాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయని ఢిల్లీ మాధవరెడ్డి అన్నారు."బీఆర్ఎస్ ఏం చేసిందని అడిగేవారికి ప్రజల కళ్లముందు కనిపిస్తున్న అభివృద్ధే సమాధానం. రైతుల ఖాతాల్లోకి చేరిన రైతుబంధు, రైతులకు భరోసాగా నిలిచిన రైతుబీమా, గ్రామాలకు చేరిన తాగునీరు, నిరుపేదలకు అందిన సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ పాలనకు నిదర్శనం" అని ఢిల్లీ మాధవరెడ్డి పేర్కొన్నారు.

# రామన్నపేటలో ఘనంగా వినాయక పూజలు




**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 15:** రామన్నపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం ఉదయం వినాయక చవితి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి ఇచ్చారు.ఈ పూజా కార్యక్రమంలో ఎస్ఐ గోపతి సతీష్, ఏఎస్ఐ సురేందర్, హెడ్ కానిస్టేబుల్ కమలాకర్ రెడ్డి, సిబ్బంది స్వామి నాయక్ తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ అందరూ భక్తి శ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని సూచించారు.

# రామన్నపేట మండలంలో పెరిగిన విద్యార్థుల నమోదు




**తొలి అక్షరం/రామన్నపేట, సెప్టెంబర్ 15:** రామన్నపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గత ఏడాదితో పోలిస్తే పెరిగింది. 2025-26 విద్యా సంవత్సరంలో 2369 మంది విద్యార్థులు ఉండగా, 2026-27 విద్యా సంవత్సరంలో 2442 మందికి చేరింది. మొత్తం 73 మంది విద్యార్థులు పెరిగినట్లు విద్యాశాఖ విడుదల చేసిన జాబితాలో వెల్లడైంది.మండలంలో మొత్తం 42 పాఠశాలలు ఉండగా, అందులో అత్యధికంగా ఎంపీ యుపిఎస్ శోభనాద్రిపురం పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 17 నుండి 68కి పెరిగింది. జెడ్ పి హెచ్ ఎస్ ఇంద్రపాలనగరం లో 122 నుండి 159కి, ఎంపీపీ ఎస్ వెల్లంకి లో 154 నుండి 170కి పెరిగింది.ఎంపీ పిఎస్ కక్కిరేణి లో 101 నుండి 115కి, ఎంపీపీ ఎస్ ఎన్నారం లో 53 నుండి 67కి, ఎంపీ పిఎస్ మునిపంపుల లో 56 నుండి 68కి విద్యార్థుల సంఖ్య పెరిగింది.అత్యధిక విద్యార్థులున్న పాఠశాలగా పిఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ వెల్లంకి(173 మంది) నిలిచింది. ఆ తర్వాత ఎంపీపీ ఎస్ వెల్లంకి (170), జెడ్పిహెచ్ఎస్ ఇంద్రపాలనగరం (159) ఉన్నాయి.అయితే కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గింది. ఎంపీ యుపిఎస్ ఇస్కిల్లాలో గతేడాది 198 మంది ఉండగా ఈ ఏడాది 107 మందికి తగ్గింది. ఎంపీ యుపిఎస్ నీర్నెముల లో 61 నుండి 48కి, ఎంపీ యుపీఎస్ పల్లివాడ లో 102 నుండి 91కి తగ్గింది.ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం పెరగడంతోనే నమోదు పెరిగిందని విద్యాశాఖ అధికారి టి సురేందర్ రెడ్డి తెలిపారు.వచ్చే విద్యా సంవత్సరం అడ్మిషన్స్ ఇంకా ఎక్కువగా పెంచుతామని తెలిపారు

# వరసిద్ధి వినాయక స్వామి నవరాత్రి ఉత్సవాల్లో మూడో రోజు ఘనంగా ప్రత్యేక పూజలు

**భక్త గణపతి అవతార దినోత్సవం సందర్భంగా స్వామివారి కల్యాణ మహోత్సవం భక్తులకు కంకణ ధారణ రవ్వ సంతోష్ కుమార్. శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక ఆలయ అధ్యక్షులు**



**తొలి అక్షరం/చౌటుప్పల్ సెప్టెంబర్ 15:** చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలోని జాతీయ రహదారి 65 సమీపంలో కొలువుదీరిన శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి పుణ్యక్షేత్రంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు ప్రత్యేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.తేదీ 16-09-2026 బుధవారం ఉదయం 6 గంటలకు స్వామివారికి ప్రత్యేక పంచామృత అభిషేకాలు నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 8 గంటలకు భక్త గణపతి హోమం, 10 గంటలకు సిద్ధి బుద్ధి సమేత వరసిద్ధి వినాయక స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు భక్తుల సహకారంతో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.రేపటి నుంచి స్వామివారి నిజరూప దర్శనం ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు భక్తులకు అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు.భక్త గణపతి అవతార దినోత్సవం కావడంతో రేపటి రోజు అత్యంత విశిష్టమైనదిగా భావిస్తున్నామని తెలిపారు. కల్యాణ మహోత్సవంలో భక్తులకు కంకణాలు కట్టే కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కంకణ ధారణతో వివాహయోగం కలగడంతో పాటు ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయని భక్తుల విశ్వాసమని నిర్వాహకులు తెలిపారు.ఈ ప్రత్యేక కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

# రెండో రోజు ఘనంగా గణపతి పూజ

**- 27 ఏళ్లుగా కొనసాగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు**




**తొలి అక్షరం/చౌటుప్పల్: సెప్టెంబర్ 15:** చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామం లో భాపూజీ కాలనీ లో ఆజాద్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు గణపతి పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు.ఆజాద్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 27 సంవత్సరాలుగా గణపతి నవరాత్రి ఉత్సవాలను నిరంతరంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ప్రతి సంవత్సరం భక్తుల సహకారంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ, ఆధ్యాత్మికతతో పాటు యువతలో ఐక్యత, సేవాభావాన్ని పెంపొందించేలా కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆజాద్ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దోర్నాల గజేందర్, గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షులు దోర్నాల ఉదయ్ కుమార్, దోర్నాల నారాయణ, దోర్నాల రాము, దోర్నాల నరేష్, దోర్నాల ప్రభాకర్, దోర్నాల రామకృష్ణ,చెరుకు నరేష్ గౌడ్, బండ్ల మధు యాదవ్, దోర్నాల సురేష్,దోర్నాల సాయిరాం, బుడ్డా శ్యాం, బుడ్డ తేజ,రాపోతు శ్రీకాంత్,కొంతం నరేందర్ రెడ్డి, దోర్నాల అజయ్ కుమార్, రాపోతు నవీన్, మేకల గణేష్ ముదిరాజ్ మరియు సభ్యులు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దీపావళి నాటికి వరంగల్లో సీజీహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్.. వైద్య సేవలు అందుబాటులోకి..

**- సీజీహెచ్ఎస్ అదనపు డీజీతో కలిసి ప్రతిపాదిత భవనాలను పరిశీలించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** వరంగల్ నగరంలో సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ వెల్నెస్ సెంటర్ ఏర్పాటుకు ప్రక్రియ వేగవంతమైంది.కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్లు,రిటైర్డ్ ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య చేసిన నిరంతర కృషికి అనుగుణంగా అధికారులు చర్యలు చేపడుతున్నారు.ఇందులో భాగంగా సోమవారం సిజిహెచ్ఎస్,కేంద్ర ఆరోగ్య--కుటుంబ సంక్షేమ శాఖ అదనపు డైరెక్టర్ జనరల్ డాక్టర్ పర్వీన్ బాలా,సిజిహెచ్ఎస్ వైద్య బృందంతో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేయూ క్రాస్ సమీపం లోని ఆకాశవాణి రేడియో స్టేషన్ ప్రాంగణంలోని ప్రతిపా దిత భవనాలను పరిశీలించారు.వెల్నెస్ సెంటర్ ఏర్పాటుకు అనువైన వసతులు,భవన పరిస్థితి,అవసరమైన మౌలిక సదుపాయాలను పరిశీలించారు.వెల్నెస్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదన ఆర్థిక అనుమతి కోసం కేంద్ర ఆరోగ్య- కుటుంబ సంక్షేమ శాఖ వద్ద పెండింగ్లో ఉన్న విషయాన్ని గుర్తించిన ఎంపీ,ఇటీవల మరోసారి ఢిల్లీలో కేంద్ర ఆరోగ్య-కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శిని కలిసి విజ్ఞప్తి చేశారు.పెండింగ్లో ఉన్న ఆర్థిక అనుమతిని త్వరితగ తిన మంజూరు చేసి,మిగిలిన ప్రక్రియను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.అందులో భాగంగానే నేడు కేంద్ర బృందం తో కలిసి ఎంపీ వెల్ నెస్ సెంటర్ ను సందర్శించడం జరిగింది.తాజాగా అధికారుల బృందంతో కలిసి భవనాలను పరిశీలించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య,దీపావళి నాటికి సి జి హెచ్ ఎస్ వెల్నెస్ సెంటర్ వైద్య సేవలు అందు బాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. అవసరమైన మౌలిక వసతులు,వైద్య సదుపాయాలు,ఇతర ఏర్పాట్లను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.వెల్నెస్ సెంటర్ ఏర్పాటుకు తన ఎంపీ నిధుల నుంచి 10 లక్షలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఎంపీ తెలిపారు.వరంగల్ లో ఏర్పాటు కానున్న సిజిహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్ న్ను కేవలం ప్రాథమిక వైద్య సేవలకు పరిమితం కాకుండా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించే విధంగా అభివృద్ధి చేయాలన్నదే తన లక్ష్యమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు.ఇక్కడ ఓపీ సేవలతో పాటు అవసరమైన వైద్య పరీక్షలు,మందులు,వివిధ రకాల చికిత్సలు,శస్త్రచికిత్సలకు సంబంధించి రిఫరల్ సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇప్పటికే మెడికవర్,లెనోవా ఆసుపత్రులతో ఎంప్యానల్ మెంట్/ అనుబంధ ప్రక్రియ ఉన్నట్లు తెలిపారు.తద్వారా వరంగల్,హనుమ కొండతో పాటు పరిసర ప్రాంతాల్లో సుమారు 12 వేల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్లు,రిటైర్డ్ ఉద్యోగులు,వారి ఆధారిత కుటుంబ సభ్యులకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి వస్తుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.

# సర్పంచ్ సతీమణి మృతి పట్ల ప్రభుత్వ విప్ వీరేశం నివాళి



**తొలి అక్షరం/ రామన్నపేట, సెప్టెంబర్ 15:** రామన్నపేట మండలం నీర్నెముల గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి సతీమణి కందిమల్ల ప్రేమలత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వారి నివాసానికి వెళ్లి ప్రేమలత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ గోపాల్ రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.



# పిసిసి మహేష్ కుమార్ గౌడ్‌ని సన్మానించిన గుట్టయ్య గౌడ్

**తొలి అక్షరం/నెల్లికుదురు సెప్టెంబర్ 15:**నెల్లికుదురు మండలం కేంద్రం నుండి నైనాల గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీలో అనేక సేవలు చేస్తూ కాంగ్రెస్ పార్టీని కాపాడుకుంటూ వస్తున్న పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ నిన్న హైదరాబాదులోని గాంధీ భవన్ కు వెళ్లి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , పార్టీ కార్యకర్తలకి మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి క్రియాశీలకంగా పనిచేస్తూ పిసిసిగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గాంధీభవన్లో మహేష్ కుమార్ గౌడ్ ని, నిన్న మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది.



# కలాల్ కల్చర్' ఏపీ ఇంచార్జ్‌గా కప్పల రవికుమార్ గౌడ్



**తొలి అక్షరం/రామన్నపేట, సెప్టెంబర్ 15:** అఖిల భారత కలాల్ కల్చర్ సంస్థ ఏపీ రాష్ట్ర ఇంచార్జ్‌గా రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం కు చెందిన కప్పల రవికుమార్ గౌడ్ నియమితులయ్యారు. జాతీయ అధ్యక్షులు జయ నారాయణ్ ఆధ్వర్యంలో ఈ నియామకం జరిగింది. రవికుమార్ గౌడ్ ప్రస్తుతం సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ బలోపేతానికి, గౌడ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని, తనపై నమ్మకం ఉంచిన 18 కోట్ల గౌడ వర్గస్తులకు కృతజ్ఞతలు అన్నారు.

## నకిరేకల్ మండల కాంగ్రెస్ సెల్ అధ్యక్షుడి నాయనమ్మ మృతి - నివాళులర్పించిన దైద రవీందర్



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 15:** నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొత్తపల్లి సైదులు నాయనమ్మ కొత్తపల్లి లచ్చమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చందుపట్ల గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు మలిగిరెడ్డి రంగారెడ్డి, కొత్తపల్లి సైదులు, ప్రేమ్ కుమార్, కొత్తపెల్లి నాగేష్, చిలుముల వెంకన్న, జిల్లా రమేష్, గాదె గిరి, రమేష్, సైదులు, ఎల్లయ్య, పందిరి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట ఎక్సైజ్ అధికారిగా ఏడుకొండలు




**తొలి అక్షరం/రామన్నపేట, సెప్టెంబర్ 15:** రామన్నపేట మండలంలో ఎక్సైజ్ శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎస్. ఏడుకొండలు బాధ్యతలు స్వీకరించినారు. విధి నిర్వహణలో నిజాయితీ, అంకితభావంతో ముందుకు సాగుతున్నారు. సోమవారం మధ్యాహ్నం రామన్నపేటలోని తన కార్యాలయంలో ఏడుకొండలు స్థానిక ప్రముఖులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మండలంలో మద్యం, గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణపై చర్చించారు. **ఏడుకొండలు సేవా కార్యక్రమాలు:-** అవగాహన సదస్సులు: యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అక్రమ రవాణా అరికట్టడం: పండుగలు, ఎన్నికల సమయంలో అక్రమ మద్యం రవాణాపై ఉక్కుపాదం మోపుతూ దాడులు నిర్వహిస్తున్నారు. - ప్రజా స్నేహపూర్వక విధానం: ఎవరు ఫిర్యాదు చేసినా వెంటనే స్పందించి న్యాయం చేస్తారని స్థానికులు చెబుతున్నారు. కార్యాలయంలో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారు. -బెల్ట్ షాపుల నియంత్రణ: మండలంలోని బెల్ట్ షాపులపై నిఘా ఉంచి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటున్నారు. **బయోడేటా వివరాలు:** ఎస్. ఏడుకొండలు తెలంగాణ ఎక్సైజ్ శాఖలో సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు పొందారు. క్రమశిక్షణకు, నిజాయితీకి మారుపేరుగా నిలుస్తున్నారు. తన సర్వీసులో ఎక్కడ పనిచేసినా అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు స్థానిక సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా హిందీ భాషా దినోత్సవ వేడుకలు





**తొలి అక్షరం/నెల్లికుదురు సెప్టెంబర్ 15:** నెల్లికుదురు మండలంమునిగిలవీడు జడ్.పి.హెచ్.ఎస్ మునిగిలవీడు పాఠశాలలో హిందీ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా హిందీ భాషా ఉపాధ్యాయులు కస్తూరి సతీష్ కుమార్ గారు హిందీ భాష ప్రాముఖ్యత, విశిష్టతతో పాటు హిందీ భాషను నేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. హిందీ భాష దేశ ప్రజలను అనుసంధానించే వారధిగా నిలుస్తుందని, విద్యార్థులు హిందీ భాషపై ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం హిందీ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తదనంతరం హిందీ ఉపాధ్యాయులు కస్తూరి సతీష్ కుమార్ ని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వప్న మేడం, ఉపాధ్యాయులు. రాంమోహన్ రెడ్డి, మురళీకృష్ణ, . అమర్ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో హిందీ భాషా దినోత్సవ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిశాయి.

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి సర్పంచ్ విక్రమ్ ఆర్థిక సాయం



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 15:** ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన నల్ల కృష్ణ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి, సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ ఆయనను పరామర్శించి రూ.5000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నల్ల జయసుధ స్వామి, వార్డ్ సభ్యులు వరికుప్పల స్వామి, మాజీ సర్పంచ్ కాటపెల్లి సిద్దమ్మ యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ సింగణబోయిన జంగయ్య, ఈర్లపల్లి మల్లేశం, మందడి శ్రీధర్ రెడ్డి, చేనేత సహకార సంఘం చైర్మన్ రవ్వ నర్సింహ, మాజీ వార్డు సభ్యులు ఈర్లపల్లి రమేష్, గోళ్లేపల్లి యాదయ్య, రాధారపు మల్లేశం, నల్ల మల్లయ్య, భువనగిరి శ్రీను, చిన్నపాక సురేష్, మల్లం మల్లేశం, పుట్టల బాలకృష్ణ, మేడి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో రజక సంఘం ఆత్మీయ సమ్మేళనం


- వీకన్వెన్షన్ హాల్‌లో నియోజకవర్గ స్థాయి సమావేశం
- రజక సంఘం అభివృద్ధికై పనిచేయాలని పిలుపునిచ్చారు



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్15:** షాద్‌నగర్ నియోజకవర్గ స్థాయి రజక సంఘం ఆత్మీయ సమ్మేళనం మంగళవారం షాద్‌నగర్ పట్టణంలోని వీకన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియో జకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన రజక సామాజిక వర్గ నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా రజక సంఘం బలోపేతం, సామాజిక ఐక్యత, సంఘటితంగా ముందుకు సాగడం, రజక సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. అలాగే ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాలు, రజక వృత్తిదారుల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. సమ్మేళనంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల రజక సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య నాయకులు, ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రజక సామాజిక వర్గం అభివృద్ధి, ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంగం నాయకులు చిలకమర్రి నర్సింహులు, నందిగామ రామచందర్, విద్యాల పెంటయ్య, చించోడు అనంతం, ఎలుక గూడెం సర్పంచ్ బందయ్యా, కొందుర్గు రామస్వామి, నందిగామ నర్సింలు, కేశంపేట్ రాములు, పాపిరెడ్డి గూడ యాదయ్య, లింగారెడ్డి గూడా ఉపసర్పంచ్ అశోక్, చేగూరు ఉపసర్పంచ్ శివ, దేవగిరి నవీన్, నందిగామ శేఖర్, నర్సింలు, తీగపూర్ ఆంజనేయులు, దేవగిరి రామకృష్ణ,బుడంపాడు నరసింహులు, మొగిలిగిద్ద సత్యం, ఎలికట్ట చంద్రయ్య, నందిగాం బాలరాజ్, మీడియా సోదరులు శ్రీశైలం, రమేష్, శ్రీనివాస్, అలుగొండ శీను,మరియు తదితరులు సంఘం నాయకుడు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజల మనిషి 'వకీల్ సాబ్'

## - తాండ్ర వీరేందర్ రెడ్డి 81వ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్15:** ప్రముఖ న్యాయవాదిగా, రాజకీయ నాయకుడిగా, లయన్స్ క్లబ్ చైర్మన్‌గా సేవలందిస్తూ షాద్‌నగర్ ప్రాంత ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న స్వర్గీయ తాండ్ర వీరేందర్ రెడ్డి 'వకీల్ సాబ్' 81వ జయంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు, మిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఆయన సేవలను, మధుర జ్ఞాపకాలను స్మరించుకున్నారు. న్యాయవాదిగా సామాన్యులు, పేదలు, బలహీన వర్గాలకు అండగా నిలిచి, న్యాయం పట్ల అచంచలమైన నిబద్ధతతో పనిచేసిన వీరేందర్ రెడ్డి ప్రజల న్యాయవాదిగా గుర్తింపు పొందారు. రాజకీయ రంగంలోనూ ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తూ, ప్రజలతో మమేకమైన నాయకుడిగా పేరు సంపాదించారు. లయన్స్ క్లబ్ చైర్మన్‌గా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజ సేవలోనూ తనదైన ముద్ర వేశారు. ముక్కుసూటితనం, నిజాయితీ, నిక్కచ్చితనం ఆయన వ్యక్తిత్వానికి ప్రతీకలుగా నిలిచాయి. నిజాన్ని నిర్భయంగా చెప్పడం, తప్పును తప్పుగా ప్రశ్నించడం, ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా మెలగడం ఆయన సహజ స్వభావం. అందుకే ఆయనను షాద్‌నగర్ ప్రాంత ప్రజలు, మిత్రులు, అభిమానులు ప్రేమగా 'వకీల్ సాబ్' అని పిలుచుకునేవారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా ప్రజల కోసం చేసిన సేవలు, చూపిన మానవత్వం, పంచిన ఆప్యాయత, ముక్కుసూటిగా మాట్లాడిన మాటలు నేటికీ అందరి జ్ఞాపకాల్లో సజీవంగా ఉన్నాయి. ఆయన ఆశయాలు, సేవా స్ఫూర్తి నేటి తరానికి సైతం ఆదర్శంగా నిలుస్తున్నాయి. స్వర్గీయ తాండ్ర వీరేందర్ రెడ్డి 'వకీల్ సాబ్' 81వ జయంతి సందర్భంగా ఆయన పవిత్ర స్మృతులను స్మరించుకుంటూ కుటుంబ సభ్యులు, మిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఘన నివాళులు అర్పించారు.

## భూ వివాదంపై కుటుంబం ఆందోళన



**తొలి అక్షరం/దంతాలపల్లి సెప్టెంబర్ 1:** దంతాలపల్లి మండలం తూర్పు తండాకు చెందిన ఓ కుటుంబం వివాదం లో ఎస్సై జోక్యం చేసుకుని తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తూ పోలీస్ స్టేషన్ ఎదుట అందులను చేపట్టి సివిల్ వివాదంలో జోక్యం చేసుకోవడంతో పాటు ఇంటి వద్ద ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలు తొలగించాలని సర్పంచ్ ను ఎస్సై ఆదేశించారని ఆరోపించి తమకు న్యాయం చేయకపోతే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని కుటుంబం సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు

## వినాయక నిమజ్జన ఏర్పాట్లపై అధికారుల పరిశీలన




**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 15:** వినాయక నిమజ్జనాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అధికారులు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. పట్టణంలోని బొబ్బిలి చెరువు, బుచ్చిగూడ రోడ్డు సమీపంలోని చెరువులను డీసీపీ శిరీష, ఏసీపీ లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, కమిషనర్ సునీతారెడ్డి, పట్టణ సీఐ సీతారాం సందర్శించారు. నిమజ్జన ప్రదేశాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పెంటయ్య, రాజు నాయక్, శ్రీశైలం గౌడ్, మున్సిపల్ ఏఈ సాయి కిరణ్, ఇలియాస్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## బాలెనో నూతన మోడల్ కారు ఆవిష్కరణ

### - ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్15:** షాద్‌నగర్ పట్టణంలోని మహబూబ్‌నగర్ రోడ్డులో గల నెక్సా షోరూంలో సరికొత్త మోడల్ బాలెనో కారును ఘనంగా ఆవిష్కరించారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి నూతన కారును లాంచ్ చేశారు. ముందుగా షోరూం నిర్వాహకులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నూతన బాలెనోలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, ఆకర్షణీయమైన డిజైన్, మెరుగైన మైలేజ్, అత్యాధునిక భద్రతా ప్రమాణాలు ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. కారులోని ఫీచర్లను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, నెక్సా షోరూం సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మిగౌడ్ చేతుల మీదుగా డింపుల్ కిరాణా స్టోర్ ప్రారంభం

- ఉప్పరపల్లిలో నూతన వ్యాపార సంస్థకు శ్రీకారం
- యజమాని రంజిత్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ సెప్టెంబర్ 15:** కేసముద్రం, మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డింపుల్ కిరాణా & ఫ్యాన్సీ జనరల్ స్టోర్ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమ్మిగౌడ్ మంగళవారం ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి దుకాణాన్ని ప్రారంభించిన ఆయన, షాపు యజమాని కొమ్మడబోయిన రంజిత్, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సమ్మిగౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండేలా వ్యాపార సంస్థలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నూతనంగా ప్రారంభించిన దుకాణం విజయవంతంగా కొనసాగి యజమానికి మంచి లాభాలు తీసుకురావడంతో పాటు గ్రామస్తులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఏర్పుల సునీత కుమారస్వామి, తండ సంపత్, జెనిగల అనిల్, జీజుల వరలక్ష్మీ సందీప్, సోమ మోహన్, అల్లి రమేష్, నల్లగొండ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై రంజిత్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# గిరిజన రిజర్వేషన్ల 10% సాధించి సెప్టెంబర్ 17కి నాలుగేళ్లు

**తండాల్లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకాలు నిర్వహించాలి**

**గిరిజనుల ఓట్లతో అధికారంలోకి వచ్చారు.. హామీలు మాత్రం గాలికి వదిలేశారు**

**మూడు గిరిజన కార్పొరేషన్లు ఏమయ్యాయి? రూ.500 కోట్ల హామీ ఎక్కడ?**

**గిరిజనులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి: మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 15:** గిరిజన రిజర్వేషన్ల 10% పెంపు నిర్ణయానికి నాలుగేళ్లు పూర్తవుతున్న సందర్భంగా తండాల్లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకాలు నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపునిచ్చారు. షాద్‌నగర్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో నియోజకవర్గ గిరిజన నాయకుల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ, గిరిజనుల రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. 2022 సెప్టెంబర్ 17న నిర్ణయం ప్రకటించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. పోడు భూములకు పట్టాలు, మూడు గిరిజన కార్పొరేషన్లు, ఒక్కో కార్పొరేషన్‌కు రూ.500 కోట్ల నిధులు, ప్రతి మండలంలో గిరిజన పాఠశాలల ఏర్పాటు హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. గిరిజనులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన హక్కులు, రిజర్వేషన్లు, సంక్షేమం కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

# బూర్గుల రామకృష్ణారావు సేవలు చిరస్మరణీయం

**తెలంగాణ అభివృద్ధికి బూర్గుల కృషి మరువలేనిది**

**విద్యా, రెవెన్యూ సంస్కరణలకు బూర్గుల ఆద్యుడు**

**బూర్గుల ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలి: షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**





**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ సెప్టెంబర్ 15:** బూర్గుల రామకృష్ణారావు ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బూర్గుల వర్ధంతి సందర్భంగా షాద్‌నగర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1952లో షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి హైదరాబాద్ శాసనసభకు ఎన్నికై, హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బూర్గుల విశిష్ట సేవలందించారని తెలిపారు. రెవెన్యూ, విద్యా రంగాల్లో సంస్కరణలు చేపట్టి ప్రజల జీవితాల్లో మార్పుకు బాటలు వేశారన్నారు. వినోబాభావే భూదానోద్యమానికి అండగా నిలిచి సామాజిక న్యాయానికి కృషి చేశారని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ఏర్పాటు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు వంటి కీలక పరిణామాల్లో ఆయన పాత్ర ఉందన్నారు. విశాలాంధ్ర భావనకు మద్దతిచ్చారని తెలిపారు. సాహిత్య రంగంలోనూ విశేష కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# “నాకు రెండు జీవితాలు.. ప్రజలే నా కుటుంబం”

- కన్నీటిపర్యంతమైన కేసముద్రం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సమ్మిగౌడ్
- “నా వెంట ఎవరూ లేరు.. ప్రజలే నాకు అన్నలు, తమ్ముళ్లు, అక్కలు, చెల్లెళ్లు”




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ సెప్టెంబర్ 15:** కేసముద్రం: తన జీవితంలో ఎదురైన ఒంటరితనాన్ని గుర్తుచేసుకుంటూ కేసముద్రం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మిగౌడ్ భావోద్వేగానికి గురయ్యారు. ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన మనసులోని మాటలను పంచుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు.“నాకు రెండు జీవితాలు ఉన్నాయి. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఒక జీవితం.. ఆ తర్వాత మరో జీవితం. ప్రస్తుతం నా వెంట ఎవరూ లేరు. అందరూ దూరమయ్యారు” అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలతో తనకున్న అనుబంధాన్ని వివరిస్తూ.. “ఇప్పుడు నా వెంట ఉండే ప్రజలే నాకు అన్నలు, తమ్ముళ్లు, పెదనాన్నలు, పెద్దమ్మలు, అక్కలు, చెల్లెళ్లు. వాళ్లనే నా కుటుంబంగా భావిస్తున్నా” అంటూ భావోద్వేగానికి లోనయ్యారు.ప్రజా జీవితంలో నిత్యం వారి మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని సమ్మిగౌడ్ పేర్కొన్నారు. అయితే సాయంత్రం తర్వాత వ్యక్తిగత జీవితంలో తాను ఎదుర్కొంటున్న ఒంటరితనం తన మాటల్లో బయటపడింది. ప్రజల మధ్య ఉంటూ కూడా వ్యక్తిగతంగా ఒంటరిగా మిగిలిన తన పరిస్థితిని చెప్పుకుంటూ ఆయన కన్నీరు పెట్టుకోవడం ఇంటర్వ్యూలో భావోద్వేగానికి గురిచేసింది.

# నర్సింహులపేట ‘మధుర వైన్స్‘ ముందే దంపతుల ఆత్మహత్యాయత్నం!

**రూ.40 వేల మద్యం సరుకు తీసుకెళ్లారని ఆవేదన**

**అబ్కారీ అధికారులతో కలిసి కౌంటర్ల సిబ్బంది అక్రమాలు**




**తొలి అక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్ 15:** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేటలో మంగళవారం తీవ్ర కలకలం రేగింది. స్థానిక మధుర వైన్స్ ఎదుట ఓ దంపతులు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది. తమ బెల్ట్‌షాపులోని సుమారు రూ.40 వేల విలువైన మద్యాన్ని అబ్కారీ అధికారులు, వైన్‌షాప్ సిబ్బంది బలవంతంగా తీసుకెళ్లారంటూ సదరు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక వైన్‌షాప్ నిర్వాహకుల అనుమతి, అంగీకారంతోనే తాము బెల్ట్‌షాప్ నడుపుతున్నామని, అలాంటప్పుడు తమ సరుకును అన్యాయంగా జప్తు చేసి నష్టపరచడం ఏంటని వారు ఆక్రోశించారు.**కళ్లముందే మద్యం పంపిణీ.. పట్టించుకోని యంత్రాంగం!** మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా వైన్‌షాపుల కనుసన్నల్లోనే బెల్ట్‌షాపుల దందా సాగుతోందన్న విమర్శలకు ఈ ఘటన బలాన్ని చేకూర్చింది. రోజూ ఉదయమే గ్రామాల్లోని బెల్ట్‌షాపులకు ప్రత్యేక వాహనాల ద్వారా భారీగా మద్యం సరఫరా అవుతున్నా అబ్కారీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వైన్‌షాపు నిర్వాహకులు హోల్‌సేల్ పేరిట బెల్ట్‌షాప్ నిర్వాహకులకు అధిక ధరలకు మద్యం విక్రయిస్తుండగా, వారు గ్రామాల్లో అంతకుమించి ధర పెంచి మద్యం ప్రియుల జేబులు గుల్ల చేస్తున్నారు.**దాడుల వెనుక ‘సిండికేట్‘ హస్తం?** వైన్‌షాప్ యాజమాన్యాలతో మాట వినని వారిపై లేదా ఆర్థిక లావాదేవీల్లో తేడాలొచ్చిన బెల్ట్‌షాపులపైనే అధికారులతో దాడి చేయిస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. కాగా, ఈ ఘటనపై అబ్కారీ శాఖ ఉన్నతాధికారులు, వైన్‌షాప్ యాజమాన్యం స్పందించాల్సి ఉంది. నర్సింహులపేట దంపతుల ఆత్మహత్యాయత్న ఘటనపై పూర్తిస్థాయి నిష్పాక్షిక విచారణ జరిపి, జిల్లాలో వైన్‌షాపుల సిండికేట్, బెల్ట్‌షాపుల అక్రమ దందాపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మహిళలు,చిన్నారుల భద్రతే లక్ష్యం




- భయపడొద్దు..మౌనం వీడి ప్రశ్నించండి
- షీ టీమ్ ఎస్సై రమాదేవి
- హేమచంద్రపురం జెడ్పీహెచ్ఎస్‌లో అవగాహన సదస్సు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి. సైదులు),సెప్టెంబర్15:** మహిళలు,విద్యార్థినులు, చిన్నారుల భద్రతే లక్ష్యంగా షీ టీమ్స్ నిరంతరం శ్రమిస్తున్నాయి అని షీ టీమ్ ఎస్సై రమాదేవి అన్నారు.ఏ క్షణంలోనైనా,ఎవరైనా వేధింపులకు గురిచేస్తే అస్సలు భయపడకండి.. మౌనంగా భరించకండి.ధైర్యంగా నిలబడి ప్రశ్నించండి, వెంటనే మాకు సమాచారం ఇవ్వండి మీ వెనుక తెలంగాణ పోలీస్ ఉంది అని షీ టీమ్ ఎస్సై రమాదేవి స్పష్టం చేశారు. మండల పరిధిలోని హేమచంద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మహిళలు, బాలికలు,చిన్నారుల భద్రతపై హెచ్ఎం లావుడ్యా, హెడ్‌మాస్టర్ బి.బాలాజీల సమక్షంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.6 నుంచి 10వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి ఎస్సై రమాదేవి అత్యంత మాట్లాడారు.అత్యవసర వేళల్లో ఒక్క ఫోన్ కాల్ మిమ్మల్ని కాపాడుతుంది. నిమిషాల్లో రక్షణగా నిలిచే డయల్ 112,ఆపదను ముందుగానే పసిగట్టే ‘టీ-సేఫ్ యాప్ ప్రతీ ఒక్కరి మొబైల్‌లో ఉండాలి అని సూచించారు. విద్యార్థినులకు నిరంతరం అండగా ఉండేందుకు పోలీస్ అక్కకార్యక్రమాన్ని అందుబాటులోకి తెచ్చాం అని తెలిపారు.బడికి వస్తున్నప్పుడైనా, బయట ఎక్కడైనా ఆకతాయిలు, ఈవ్ టీజర్లు వేధిస్తే సైలెంట్‌గా ఉండొద్దు వెంటనే సమాచారం ఇవ్వండి అని అన్నారు. వేధింపు లు, బెదిరింపులు ఎదురైతే ఏమాత్రం భయం లేకుండా వెంటనే మీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నేరుగా పోలీసులకు తెలపండి అని అన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు సంపూర్ణంగా గోప్యంగా ఉంచుతాం అని చెప్పారు.ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. క్రమశిక్షణతో కూడిన చదువే మిమ్మల్ని అత్యున్నత స్థానాల్లో నిలబెడుతుంది అని అన్నారు.చదువుతో పాటు సమాజం పట్ల, మీ భద్రత పట్ల మేల్కొని ఉండాలి అని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం లావుడ్యా, హెడ్‌మాస్టర్ బి. బాలాజీ, షీ టీం కానిస్టేబుల్ రాంబాబు, పాఠశాల ఉపాధ్యా యులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధ్యతలు నెరవేర్చడంలో వెనకడుగు వేయొద్దు

● మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి.సుమతి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్15:** పోలీసు అధికారుల సంక్షేమం ఎంత ముఖ్యమో ప్రజల రక్షణ,విధి నిర్వహణలో నిబద్ధత అంతకంటే ముఖ్యం. సంక్షేమం పేరుతో విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు అని మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి.సుమతి అత్యంత ఘాటుగా హెచ్చరించారు. మంగళవారం నూతనంగా ఎన్నికైన మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం సభ్యులు సీపీ సుమతిని మర్యాదపూర్వకంగా కలిశారు.అధ్యక్షుడు డి.శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలోని కమిటీ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపగా సీపీ వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీపీ సుమతి మాట్లాడుతూ.... పోలీసులు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే గుర్తించి,వాటి పరిష్కారానికి సమిష్టిగా పనిచేయాలి అని తెలిపారు.సంక్షేమ సంఘం అంటే కేవలం వేడుకలకే పరిమితం కాకూడదు అని పేర్కొన్నారు. సహకారం ఉంటుంది కానీ నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.సంఘం చేపట్టే ప్రతి మంచి కార్యక్రమానికి కమిషనరేట్ తరఫున పూర్తి సహకారం ఉంటుంది అని తెలిపారు.కానీ క్రమశిక్షణ తప్పినా,బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినా ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు అని స్పష్టం చేశారు.సిబ్బంది వారి కుటుంబాల అభ్యున్నతికి సంక్షేమ సంఘం ఒక బలమైన వంతెనలా మారాలి అని సూచించారు.క్షేత్రస్థాయిలో నిజాయితీగా పని చేసి చూపించాలి అని చెప్పారు. సీపీ హెచ్చరికలతో నూతన కమిటీ సభ్యులు స్పందిస్తూ...పోలీసు మిత్రుల సంక్షేమం కోసం,వారి కుటుంబాల రక్షణ కోసం ఎలాంటి రాజీ పడకుండా సమిష్టిగా, అత్యంత నిజాయితీగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సంఘం నూతన నిర్వాహకులు డి. శ్రీనివాస్ రెడ్డి,వెంకటేశ్వర్లు, రాకేష్, రామస్వామి, నీలవేణి, డి. నవీన్ కుమార్, సంగి వలరాజు, సుబ్బరాజు, పలుగుల శ్రవణ్ కుమార్, బి.యాదగిరి, మల్లేష్, బీరయ్య, విజయ్, రామకృష్ణ గౌడ్, కౌశిక్, బాలకృష్ణ, ఎస్. భాస్కరాచారి, శ్రీకాంత్, శివకుమార్, రవీందర్ రెడ్డి, గోపి నాయక్, రాజేష్, సీతారాంరెడ్డి, రమేష్, భరత్ రెడ్డి, ధనమ్మ, శరత్ చంద్ర, జంగయ్య, శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డీజే మోతలు వద్దు.. భక్తి పారవశ్యం ముద్దు

- శబ్ద కాలుష్యం లేని నిమజ్జనం అందరికీ క్షేమదాయకం
- మీ ఆనందం పక్కవారికి ప్రాణసంకటం కావొద్దు
- పర్వతగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) ఆర్.సంతోష్




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్15:** గణేష్ నిమజ్జన ఊరేగింపు అనేది భక్తి, ఆనందాలతో జరుపుకోవాల్సిన పండుగ.కానీ పరిమితికి మించిన డీజే సౌండ్స్ వల్ల చిన్న పిల్లలు, వృద్ధులు, గుండె జబ్బులు ఉన్న రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ సమస్యకు స్పష్టమైన పరిష్కారాలు, నిబంధనలు తెలియజేస్తూ పర్వతగిరి సీఐ ఆర్.సంతోష్ ప్రజలకు,ఉత్సవ కమిటీ నిర్వాహకులకు బలమైన హెచ్చరిక, విజ్ఞప్తి జారీ చేశారు. **సమస్యకు పరిష్కారాలు..పోలీసు నిబంధనలు:** సాధారణ సౌండ్ బాక్సులకే అనుమతి:: అత్యధిక డెసిబెల్స్ ఉండే సౌండ్ వాల్స్,భారీ డీజే సిస్టమ్‌లకు అనుమతి లేదు. పరిమిత శబ్దంతో కూడిన సాధారణ 2 సౌండ్ బాక్సులను మాత్రమే ఉపయోగించాలనీ సిఐ అన్నారు. రాత్రి 10 దాటితే బంద్: రాత్రి 10 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ మైకులు, సౌండ్ సిస్టమ్స్ వాడటానికి వీల్లేదు అని తెలిపారు.నిమజ్జన ఊరేగింపుల్లో ఈ సమయాన్ని ఖచ్చితంగా పాటించాలని అన్నారు. ట్రెడిషనల్ మేళాలు – సంస్కృతికి ప్రాధాన్యం: రోత పుట్టించే డీజే పాటల కంటే భక్తి పాటలు,మన సంప్రదాయ డప్పు వాయిద్యాలు,తీన్మార్ మేళాలు, కోలాటాలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల శబ్ద కాలుష్యం తగ్గడమే కాకుండా మన సంస్కృతి కాపాడబడుతుంది అని సిఐ అన్నారు. హాస్పిటల్స్, స్కూళ్ల వద్ద సైలెంట్ జోన్: ఆసుపత్రులు, పాఠశాలలు, ప్రార్థనా మందిరాల మీదుగా ఊరేగింపు వెళ్లేటప్పుడు శబ్దాన్ని పూర్తిగా బంద్ చేయాలి అని సిఐ సూచించారు. డెసిబెల్ మీటర్లతో నిఘా: ఊరేగింపు మార్గాల్లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో డెసిబెల్ మీటర్లు ఏర్పాటు చేసి శబ్ద తీవ్రతను నిరంతరం పర్యవేక్షిస్తారు అని అని సిఐ అన్నారు. **నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు:** భక్తి అంటే ఇతరులకు భయం లేదా బాధ కలిగించడం కాదు.మీ ఆనందం పక్కవారికి ప్రాణసంకటం కాకూడదు.సౌండ్ పొల్యూషన్ నియంత్రణ చట్టాలు, హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించి పరిమితికి మించి డీజేలు ఉపయోగిస్తే సీజ్ చేయడమే కాకుండా, నిర్వాహకులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం.ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి, నిమజ్జన ఉత్సవాలను ప్రశాంతంగా, ఆనందంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి అని సీఐ సంతోష్ ప్రజాలకు విజ్ఞప్తి చేశారు.

# లక్ష్యం ఒక్కటే..గురి తప్పలేదు

● పాంచజన్యం పూరించిన పతకాల వీరులు ● రాష్ట్ర,సౌత్ జోన్‌లలో 15 పతకాలతో విరుచుకుపడ్డ తెలంగాణ ఖాకీలు ● 6 స్వర్ణాలు,4రజతాలు,5కాంస్యాలతో సంచలనం ● అభినందనల వర్షం కురిపించిన డీజీపీ సి.వి.ఆనంద్



**తొలి అక్షరం రాష్ట్ర ప్రతినిధి పి సైదులు సెప్టెంబర్15:** లాఠీ పట్టి శాంతిభద్రతలను కాపాడటమే కాదు తుపాకీ చేతపడితే పతకం ఖాయమని తెలంగాణ పోలీసులు మరోసారి నిరూపించారు.రాష్ట్ర,సౌత్ జోన్ స్థాయి షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లలో ప్రత్యర్థులకు సింహస్వప్నంగా మారి పతకాల జాతర చేశారు. ఏకంగా 6స్వర్ణాలు,4రజతాలు,5కాంస్యాలతో మొత్తం 15 పతకాలను కొల్లగొట్టి తెలంగాణ పోలీసు శాఖ కీర్తి పతాకాన్ని నింగికెత్తారు.మంగళవారం డీజీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విజేతలను డీజీపీ సి.వి.ఆనంద్ ఘనంగా సత్కరించారు.కర్తవ్య నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూనే, క్రీడల్లో ఈ స్థాయి ప్రతిభ చూపి డిపార్ట్‌మెంట్‌కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం గర్వకారణమని కొనియాడారు. భవిష్యత్తులో జాతీయ,అంతర్జాతీయ వేదికలపై ఇదే విజయపరంపరను కొనసాగించాలని పిలుపునిచ్చారు. **రాష్ట్ర స్థాయిలో పతకాల సునామీ:** గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ,శాట్‌జీ షూటింగ్ రేంజ్ వేదికగా (జూన్20-28) జరిగిన 12వ తెలంగాణ రాష్ట్ర షూటింగ్ ఛాంపియన్‌షిప్-2026లో మన పోలీసులు ఎదురులేని శక్తులుగా నిలిచారు. రైఫిల్,పిస్టల్ విభాగాల్లో 4పసిడి,3వెండి,4కాంస్య పతకాలతో రాష్ట్ర స్థాయిలోనే అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు. **జి. నిరంజన్‌రెడ్డి (పిసి 1304,13వ బెటాలియన్ టిజీఎస్పి):** 50 మీటర్ల పిస్టల్‌లో స్వర్ణం ముద్దాడటంతో పాటు 25 మీటర్ల స్టాండర్డ్,10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగాల్లో డబుల్ రజతాలు సాధించి సంచలనం సృష్టించారు. **ఎ.ప్రసన్నకుమార్ (ఇన్‌స్పెక్టర్,డీజీ టెక్నికల్ సర్వీసెస్):** 50 మీటర్ల పిస్టల్ మాస్టర్ విభాగంలో స్వర్ణ పతకంతో ప్రకాశించగా 25 మీటర్ల సెంటర్ ఫైర్ పిస్టల్‌లో కాంస్యం దక్కించుకున్నారు. **వాసీ వి.సువర్ణ (వరంగల్ కమిషనరేట్):** 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ విభాగంలో అద్భుత ప్రదర్శనతో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నారు. **బి. శంకర్ (సిఐ,సిఎస్డబ్ల్యూ హైదరాబాద్):** 25 మీటర్ల స్టాండర్డ్ పిస్టల్ మాస్టర్ విభాగంలో తిరుగులేని గురితో స్వర్ణం సాధించారు. **బి. జేమ్స్‌బాబు (ఇన్‌స్పెక్టర్, ఫ్యూచర్‌సిటీ):** ఆకట్టుకునే ప్రదర్శనతో రజత, కాంస్య పతకాలను ఖాతాలో వేసుకున్నారు. **సౌత్ జోన్‌లోనూ సత్తా చాటారు:** కేరళలోని తిరువనంతపురం వేదికగా (ఆగస్టు 31 - సెప్టెంబరు 8) హోరాహోరీగా సాగిన 17వ సౌత్‌జోన్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ షూటర్ల ధాటికి ఇతర రాష్ట్రాల పోటీదారులు నిరసిపోయారు. 2 స్వర్ణాలు, ఒక రజతం, ఒక కాంస్యంతో దక్షిణ భారతంలోనే తెలంగాణ జెండాను పాతారు. **జి. నిరంజన్‌రెడ్డి (3వ బెటాలియన్ టిజీఎస్పి):** 50 మీటర్ల ఫ్రీ పిస్టల్, 25 మీటర్ల సెంటర్ ఫైర్ పిస్టల్‌లలో డబుల్ గోల్డ్ కొల్లగొట్టి ఛాంపియన్‌గా నిలిచారు. అంతేకాక 25 మీటర్ల స్టాండర్డ్ పిస్టల్‌లో రజతం గెలుచుకున్నారు. బి. జేమ్స్‌బాబు (ఇన్‌స్పెక్టర్, ఫ్యూచర్‌సిటీ ఐటీ సెల్): కాంస్య పతకంతో తెలంగాణ కీర్తిని మరింత పెంచారు. పోలీస్ శాఖకు అపారమైన గౌరవం తీసుకువచ్చిన ఈ విజేతలను ఐజీ (పి అండ్ ఎల్) గజరావు భూపాల్, స్పోర్ట్స్ డీఎస్పీ రామారావులతో పాటు పలువురు ఉన్నతాధికారులు అభినందించారు.

# పంతాలు వీడండి.. పదోన్నతులు అందుకోండి







- డీఎస్పీల ప్రమోషన్ల పీటముడిపై డీజీపీ సి.వి. ఆనంద్ అస్త్రం
- పిలిచి మాట్లాడిన డీజీపీ..దిగొచ్చిన అధికారులు
- సీఎం దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారానికి హామీ

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), సెప్టెంబర్ 15:** ఏళ్ల తరబడి వేధిస్తున్న పదోన్నతుల వ్యవహారంలో ఆటంకాలు తొలగిపోయాయి. పంతాలకు పోయి ఆశల ప్రమోషన్లను పాడుచేసుకో వద్దని తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్ ఇచ్చిన పిలుపుతో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డీఎస్పీల పదోన్నతుల సమస్య కొలిక్కి వచ్చింది.1991, 1995, 1996 బ్యాచ్‌లకు చెందిన డీఎస్పీల ప్రమోషన్ల పంచాయితీపై డీజీపీ స్వయంగా చొరవ చూపి అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై దిశానిర్దేశం చేశారు.అవసరమైతే ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి శాశ్వతంగా పరిష్కరిస్తానని భరోసా ఇవ్వడంతో వివాదం సుఖాంతం వైపు అడుగులు వేసింది. **కోర్టు కేసులే అడ్డంకి:** రాష్ట్రవ్యాప్తంగా 1991, 1995, 1996 బ్యాచ్‌లకు చెందిన 37 మంది డీఎస్పీలకు అదనపు ఎస్పీలుగా పదోన్నతులు లభించాల్సి ఉంది.అయితే సీనియారిటీ తదితర అంశాలపై కొందరు అధికారులు కోర్టులను ఆశ్రయించడంతో ఈ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. దీంతో డీజీపీ సి.వి. ఆనంద్ నేరుగా రంగంలోకి దిగారు. డీజీపీ కార్యాలయంలో ఆయా బ్యాచ్‌ల అధికారులతో శుక్రవారం ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. కేసులతో సమయం వృథా చేసుకోవద్దు.. మీ భవిష్యత్తును మీరే పాడుచేసుకోవద్దు.అందరూ సహకరిస్తే ప్రస్తుతం ఖాళీగా ఉన్న 37 అదనపు ఎస్పీ పోస్టులను తక్షణమే భర్తీ చేస్తాం అని స్పష్టం చేశారు. కేసుల ఉపసంహరణపై నిర్ణయం తీసుకునేందుకు వారం రోజుల గడువు ఇచ్చారు. **దిగొచ్చిన అధికారులు.. కేసుల ఉపసంహరణ:** డీజీపీ ఇచ్చిన కొండంత అభయంతో దశాబ్దాల నాటి విభేదాలు పటాపంచలయ్యాయి. ఆయన చొరవకు స్పందించిన వరంగల్ జోన్‌కు చెందిన 1991, 1995, 1996 బ్యాచ్‌ల అధికారులు తాము కోర్టులో వేసిన కేసులను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటస్తూ డీజీపీకి అధికారికంగా లేఖ సమర్పించారు.వీరి బాటలోనే హైదరాబాద్ సిటీకి చెందిన ఆయా బ్యాచ్‌ల అధికారులు సైతం కేసులను ఉపసంహరించుకు నేందుకు సిద్ధమని ప్రకటించారు. డీజీపీ సి.వి.ఆనంద్ దౌత్యంతో ఏళ్లుగా నాన్చుడు ధోరణిలో ఉన్న పదోన్నతుల ప్రక్రియ క్షణాల్లో ఊపందుకుంది. సుదీర్ఘకాలంగా రగులుతున్న సమస్యకు పరిష్కారం చూపిన డీజీపీ వైఖరిపై బాధితులు,పోలీసు వర్గాలు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# 'మండాడి' జాక్‌పాట్..

## 5 రోజుల్లోనే రూ. 65 కోట్ల వసూళ్లు!




తెలుగు నటుడు సుహాస్, తమిళ నటుడు సూరి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'మండాడి'. స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన వసూళ్లను రాబడుతోంది. తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో విడుదలైన ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. మతిమారన్ పుగళేంది దర్శకత్వం వహించిన ఈ చిత్రం, విడుదలైన కేవలం ఐదు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 65 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు చిత్ర యూనిట్ అధికారికంగా వెల్లడించింది. ఈ చిత్రం సాధిస్తున్న ఘనవిజయం నిర్మాత ఎల్రెడ్ కుమార్‌కు భారీ లాభాలను తెచ్చిపెడుతోంది. సుమారు రూ. 45 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ కైవసం చేసుకుంది. అయితే, ఈ ఒప్పందం బాక్సాఫీస్ వసూళ్ల ఆధారంగా కుదరడం గమనార్హం. సినిమా గ్రాస్ వసూళ్లు రూ. 50 కోట్లు దాటితే రూ. 30 కోట్లు, రూ. 60 కోట్లు దాటితే రూ. 40 కోట్లు చెల్లించేలా నెట్‌ఫ్లిక్స్ ఒప్పందం చేసుకుంది. ప్రస్తుతం 'మండాడి' వసూళ్లు రూ. 65 కోట్ల మార్కును అధిగమించడంతో, నిర్మాతకు నెట్‌ఫ్లిక్స్ నుంచి రూ. 40 కోట్లు అందనున్నాయి. థియేట్రికల్ వసూళ్లతో పాటు నాన్-థియేట్రికల్ హక్కుల ద్వారా కూడా నిర్మాతకు ఆశించిన దానికంటే ఎక్కువ లాభాలు వస్తున్నాయి. విభిన్నమైన కథాంశం, ఉత్కంఠ కలిగించే బోట్ రేసింగ్ సన్నివేశాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఇదే వేగం కొనసాగితే ఈ చిత్రం త్వరలోనే రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.



# ఇద్దరం మంచి స్నేహితులం

## ఆనంద్ దేవరకొండతో రిలేషన్ లో ఉందనే వార్తలపై వైష్ణవి చైతన్య క్లారిటీ

టాలీవుడ్ యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ, హీరోయిన్ వైష్ణవి చైతన్యలు రిలేషన్ లో ఉన్నారంటూ సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. బ్లాక్‌బస్టర్ చిత్రం 'బేబి'తో పాటు 'ఎపిక్'లో కలిసి నటించిన ఈ జోడీ రీల్ లైఫ్ కెమిస్ట్రీ చూసి, వీరిద్దరూ రియల్ లైఫ్ లోనూ ప్రేమలో ఉన్నారని, త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్నారంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది.
ఈ డేటింగ్ రూమర్లపై తాజాగా ఒక ఇంటర్వ్యూలో స్పందించిన వైష్ణవి చైతన్య, తమ మధ్య ఎలాంటి రొమాంటిక్ రిలేషన్‌షిప్ లేదని తేల్చి చెప్పింది. తామిద్దరం మంచి కో-స్టార్స్ మాత్రమే కాకుండా ఆత్మీయ స్నేహితులమని తెలిపింది. ఇదే సమయంలో ఆనంద్ దేవరకొండ పెళ్లి ప్రణాళికల గురించి మాట్లాడుతూ... రాబోయే మూడేళ్లలో వివాహం చేసుకుంటానని చెప్పాడు. అయితే తనకు మాత్రం ఇప్పట్లో వివాహం ఆలోచన లేదని, కేవలం సినిమాలపైనే దృష్టి సారిస్తానని వైష్ణవి స్పష్టం చేసింది.



# డేవిడ్ రెడ్డిలో రమ్యకృష్ణ ..

### ఫస్ట్‌లుక్‌తో అంచనాలు పెంచిన మేకర్స్



మంచు మనోజ్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'డేవిడ్ రెడ్డి'లో రమ్యకృష్ణ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆమె పోషిస్తున్న 'కమలా రెడ్డి' పాత్రను పరిచయం చేస్తూ చిత్రబృందం మంగళవారం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. రమ్యకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఈ పోస్టర్‌ను రిలీజ్ చేయడం విశేషం.
పోస్టర్‌లో రమ్యకృష్ణ చాలా గంభీరంగా, పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్నారు. ఆమె పాత్ర సినిమాలో కీలకంగా ఉండబోతున్నట్లు లుక్ చూస్తే అర్థమవుతోంది. ఈ పోస్టర్‌ను మంచు మనోజ్ తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు. రమ్యకృష్ణతో కలిసి నటించడం గౌరవంగా ఉందని పేర్కొన్నారు. ఆమె స్క్రీన్ ప్రెజెన్స్, పాత్రపై పట్టు అద్భుతమని ప్రశంసించారు.
ఇప్పటికే ఈ సినిమాలో ఉక్రెయిన్ మోడల్, నటి మరియా రియాబోషప్కా 'క్లారా విట్‌మోర్'గా నటిస్తున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఆమె పాత్ర ప్రేమతో పాటు ప్రతీకారం, పోరాటంతో ముడిపడి ఉంటుందని చిత్రబృందం గతంలో తెలిపింది. 'డేవిడ్ రెడ్డి'కి హనుమా రెడ్డి యక్కంటి దర్శకత్వం వహిస్తున్నారు. వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. 1897 నుంచి 1922 మధ్య కాలంలో కథ సాగనుంది. చరిత్ర నేపథ్యంలో సాగే ఈ యాక్షన్ డ్రామాలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు అంశాలు ఉండనున్నాయి. మంచు మనోజ్ సినీ ప్రయాణం 21 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గత ఏడాది ఆగస్టులో ఈ సినిమాను ప్రకటించారు. తన కెరీర్‌లో ఇది 21వ చిత్రమని అప్పట్లో వెల్లడించారు.

# కెరీర్‌లోనే అత్యంత కీలక పాత్రలో రష్మిక..

## ఎం.ఎస్. సుబ్బులక్ష్మి బయోపిక్ ఖరారు

### నిర్మాతలుగా అల్లు అరవింద్, బన్నీ వాస్, రాక్‌లైన్ వెంకటేశ్




స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న తన కెరీర్‌లోనే ఒక ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టును దక్కించుకున్నారు. దిగ్గజ కర్ణాటక సంగీత విద్వాంసురాలు, భారతరత్న ఎం.ఎస్. సుబ్బులక్ష్మి జీవిత కథ ఆధారంగా తెరకెక్కుతున్న బయోపిక్‌లో ఆమె ప్రధాన పాత్ర పోషించనున్నట్లు అధికారికంగా ఖరారైంది. 'ఎం.ఎస్. - ఎ లెగసీ ఆన్ స్క్రీన్' అనే టైటిల్‌తో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. నటిగా రష్మిక కెరీర్‌లో ఇది ఒక మైలురాయిగా నిలిచిపోతుందని భావిస్తున్నారు. ఈ చిత్రం ప్రారంభోత్సవాన్ని రేపు (సెప్టెంబర్ 16న) ఎం.ఎస్. సుబ్బులక్ష్మి 110వ జయంతిని పురస్కరించుకుని చెన్నైలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నటుడు కమల్ హాసన్ ముఖ్య అతిథిగా హాజరవుతారని చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా ఇండియన్ కోరల్ ఎన్‌సెంబుల్ బృందం, సుబ్బులక్ష్మి ఆలపించిన కొన్ని అజరామర గీతాలతో సంగీత నివాళి అర్పించనుంది. 'జెర్సీ' చిత్రంతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన గౌతమ్ తిన్ననూరి ఈ బయోపిక్‌కు దర్శకత్వం వహిస్తుండగా, స్టార్ కంపోజర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. టాలీవుడ్ అగ్ర నిర్మాతలు అల్లు అరవింద్, బన్నీ వాస్‌లతో కలిసి ప్రముఖ నిర్మాత రాక్‌లైన్ వెంకటేశ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ పాత్ర కోసం చిత్రబృందం మొదట సాయి పల్లవి, రుక్మిణి వసంత్ వంటి నటీమణులను పరిశీలించింది. అయితే, ఇతర ప్రాజెక్టుల కారణంగా సాయి పల్లవి ఈ అవకాశం వదులుకున్నట్లు సమాచారం. అనంతరం నిర్వహించిన స్క్రీన్ టెస్టులో రష్మికను ఈ పాత్రకు ఎంపిక చేశారు. భారతరత్న పురస్కార గ్రహీత అయిన ఎం.ఎస్. సుబ్బులక్ష్మి, కేవలం శాస్త్రీయ సంగీతానికే పరిమితం కాలేదు. ఆమె 'సేవాసదనం', 'శకుంతలై', 'సావిత్రి', 'మీరా' వంటి చిత్రాల్లో నటించి నటిగా కూడా తనదైన ముద్ర వేశారు. అలాంటి గొప్ప వ్యక్తి పాత్రను పోషించడం రష్మికకు నటిగా అతిపెద్ద సవాల్ అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక, రష్మిక నటిస్తున్న ఇతర సినిమాల విషయానికొస్తే.. యాక్షన్ థ్రిల్లర్ 'మైసా' నవంబర్ 27న విడుదల కానుండగా, విజయ్ దేవరకొండ సరసన నటిస్తున్న పాన్-ఇండియా యాక్షన్ డ్రామా 'రణబాలి' అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఆసక్తి రేపుతున్న 'అనుమాన పక్షి' ట్రైలర్




'డీజే టిల్లు' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న దర్శకుడు విమల్ కృష్ణ మరో వినూత్న కథతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'అనుమాన పక్షి'. టాలెంటెడ్ నటుడు రాగ్ మయూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఆసక్తికరమైన కథాంశంతో రూపొందిన ఈ ట్రైలర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది.
ట్రైలర్‌ను బట్టి చూస్తే.. ఈ కథ మొత్తం హీరో పాత్రకున్న 'అనుమానం' అనే బలహీనత చుట్టూ తిరుగుతుందని అర్థమవుతోంది. ప్రతి చిన్న విషయాన్ని అనుమానించే వ్యక్తిగా రాగ్ మయూర్ నటన, హావభావాలు నవ్వులు పూయిస్తున్నాయి. కేవలం కామెడీ మాత్రమే కాకుండా, క్రైమ్ థ్రిల్లర్, డార్క్ కామెడీ అంశాలను కూడా దర్శకుడు జోడించినట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో రాగ్ మయూర్ సరసన మెరిన్ ఫిలిప్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ప్రిన్స్ సెసిల్, బ్రహ్మాజీ, అజయ్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చిలకా ప్రొడక్షన్స్ సమర్పణలో రాజీవ్ నిర్మిస్తున్న ఈ సినిమాకు శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు. వైవిధ్యమైన కథతో వస్తున్న ఈ 'అనుమాన పక్షి' సెప్టెంబర్ 18న థియేటర్లలో విడుదల కానుంది. 'డీజే టిల్లు' లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత విమల్ కృష్ణ ఎలాంటి వినోదాన్ని అందిస్తారోనని సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.